MANAPRAGATHI NEWS CHANNEL

RNI-TEL/2014/56375

జిల్లా ప్రగతి

# మన ప్రగతి

ప్రతి అక్షరం ప్రగతి కోసం

...తెలుగు జాతీయ దిన పత్రిక

విలేకరులు కావలెను

పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత

సంప్రదించండి :

మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)
M.A., B.Ed.

సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool

హైదరాబాద్ సంపుటి:12 సంచిక:28 శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు:12 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు.. మంటల్లో నలుగురు సజీవ దహనం**

జయపుర, మన ప్రగతి న్యూస్
రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉన్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో

➢ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ నేతలు మహేశ్ గౌడ్, మీనాక్షిలతో సురేఖ భేటీ

- నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా
- పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

హైదరాబాద్,మన ప్రగతి న్యూస్
తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. నా సమస్య పరిష్కరించేం దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు

➢ మిగతా 2వ పేజిలో..

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి
# దక్కని ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ



న్యూఢిల్లీ,మన ప్రగతి న్యూస్ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర

➢ మిగతా 2వ పేజిలో..

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి
# తగ్గేది లేదు

- న్యాయ నిపుణులతో చర్చించి ముందుకు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు...హాజరు కాని కొండా సురేఖ



హైదరాబాద్, మన ప్రగతి న్యూస్
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన

➢ మిగతా 2వ పేజిలో..

## జిఎస్టీ సంస్కరణలతో
# పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

2



## మావోయిస్టులకు వరుస
# ఎదురుదెబ్బలు

- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,మన ప్రగతి న్యూస్
మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయి స్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్ రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ

➢ మిగతా 2వ పేజిలో..

## వ్యూస్, లైక్స్‌తో సోషల్
# మీడియాలో ఫేమస్

- వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?
- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్, మన ప్రగతి న్యూస్
వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో

➢ మిగతా 2వ పేజిలో..

RNI-TEL/2014/56375
జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం 17 అక్టోబర్ 2025

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**మొదటిపేజీ తరువాయి..** ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

## కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం సీరియస్

**జగన్ నేరస్థులను ప్రోత్సహించడంతోనే ఈ కేసు**

**మండిపడ్డ టిడిపి నేత బుద్దా వెంకన్న**

**విజయవాడ,అక్టోబర్16 :** నకిలీ మద్యంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ సాగుతోందని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. నకిలీ మద్యం కేసులో ఉన్నవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జోగి జోగి కలిస్తే బూడిద రాలినట్లు జగన్, జోగి రమేష్ కలిస్తే బూడిద రాలుతుందని తేలి పోయిందని వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లల్లో జగన్ అవినీతిని, హత్యలు చేసిన వారిని ప్రోత్సహించారని.. అదే చంద్రబాబు అయితే వెంటనే వారిపై చర్యలు తీసుకున్నారని అన్నారు. జోగి రమేష్ కీలక పాత్ర ఉందని జనార్ధన్ స్వయంగా ప్రకటించారని.. తప్పు చేసి దొరికిపోయి కూడా జోగి రమేష్ సిగ్గు లేకుండా వాగుతున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యంతో సంబంధం లేని చంద్రబాబు ఎందుకు ప్రమాణం చేయాలని ప్రశ్నించారు. 'జోగి రమేష్, జనార్ధన్ స్నేహితులం అని చెప్పలేదా. మీ ఇద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, ఫేస్ టైమ్ కాల్స్ మాట్లాడింది వాస్తవం కాదా, నువ్వు ఏ తప్పు చేయకపోతే సిట్ ముందుకు వెళ్లు. నీ దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చి సచ్చీలత నిరూపించుకో' అంటూ సవాల్ విసిరారు. జగన్ అవినీతి గురించి లోకమంతా తెలుసన్నారు. ఆయన మద్యం కుంభకోణం వల్ల 12 మంది జైలుకు వెళ్లారని.. ఇప్పుడు నకిలీ మద్యం విషయంలో జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఇంత జరుగుతున్నా జగన్ నిద్ర పోతున్నాడా... జోగి రమేష్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. కొడాలి నానీ, పేర్ని నాని, దేవినేని అవినాష్, వెల్లంపల్లి, వల్లభనేని వంశీ వీరంతా గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు వాగారని.. మహిళలని కూడా చూడకుండా దూషించారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

## స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**దీపావళి కోసం నాసిరకం స్వీట్లు గుర్తింపు**

**హైదరాబాద్,అక్టోబర్16 :** దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపులపై జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 43 స్వీట్ షాప్స్ లో 3 రోజుల పాటు అధికారులు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గడువు ముగిసిన పదార్థాలు స్వీట్ల తయారీలో వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్ కి నోటీసులు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.

## బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

**విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో**

**హైదరాబాద్, అక్టోబర్16 :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనపై కోర్టును సీబీఐ ఆశ్రయించింది. విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత సెల్ నెంబర్‌కు బదులు.. మరో నెంబర్ ఇచ్చారంటూ కోర్టులో దాఖలు చేసిన మెమోలో సీబీఐ స్పష్టం చేసింది. ఆయన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరపు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నాననీ.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరపు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.

## కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

**ఎలాంటి సర్వేతో తమవద్దకు రావద్దని తెలిపినట్లు సమాచారం**

**బెంగళూరు, అక్టోబర్16 :** కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరులోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణమూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరించినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు.

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

**మొదటిపేజీ తరువాయి..** గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

**మొదటిపేజీ తరువాయి..** మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35), శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనే నలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మంటల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## కాంగ్రెస్ నేతలు మహేశ్ గౌడ్, మీనాక్షిలతో సురేఖ భేటీ

**మొదటిపేజీ తరువాయి..**సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్లు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ. పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

**కర్నూలు, అక్టోబరు16 :**

జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు..

ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

## రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

**గుంటూరు, అక్టోబర్16 :** రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు.

# గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం

**బిఎన్ ఎస్ ఎస్ రెండు యూనిట్ల ద్వారా సేవా కార్యక్రమం**



**మన ప్రగతి న్యూస్ /గజ్వేల్ డివిజన్ ప్రతినిధి:**
గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల ఆధ్వర్యంలో అక్టోబర్ 16వ తేదీ ప్రపంచ ఆహార దినోత్సవం ను పురస్కరించుకొని ఆహార నిత్యావసర వస్తువుల సేకరణ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా13 నుండి 15 అక్టోబర్ 2025 వరకు కళాశాలలో ఆహార నిత్యావసర వస్తువుల సేకరణ చేయడం జరిగింది.బియ్యం, పప్పులు,ధాన్యాలు,వంట నూనె, గోధుమ పిండి,బిస్కెట్లు,స్నాక్స్ మొదలైనవి సేకరించిన ముఖ్యమైన ఆహార పదార్థాలు. అలాగే చిన్నారుల అవసరాల కోసం సబ్బులు,షాంపూలు,టూత్‌పేస్టు, బట్టలు,పెన్నులు,పెన్సిల్లు, పుస్తకాలు దుప్పట్లు ఇతర నిత్యావసర వస్తువులు సేకరించడం జరిగింది.
ఈ సేవా కార్యక్రమం ద్వారా సేకరించిన వాటిని 16 అక్టోబర్ 2025 న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వయంగా నిషాంత్ ఆనంద బాల సదన్, కొండపాక సేవా సంస్థలోని అనాథ పిల్లలకు అందజేశారు.సేవా కార్యక్రమం సందర్భంగా వృద్ధులు చిన్నారులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ప్రధానంగా సమాజంలోని బలహీన వర్గాలకు సానుభూతితో సహాయం చేయడం, కళాశాల విద్యార్థుల్లో జవాబుదారీ పౌరసత్వం, సేవా భావన భాగస్వామ్య నైతికత ను పెంపొందించడం అనే ఉద్దేశంతో నిర్వహించబడింది.
ఈ కార్యక్రమాన్ని మెరుగైన ఆహారం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసికట్టుగా ముందడుగు వేయాలి అనే 2025 ప్రపంచ ఆహార దినోత్సవ నేపథ్యానికి అనుగుణంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఈ సేవా కార్యక్రమాన్ని విద్యార్థుల్లో ఆహార పట్ల గౌరవం, మరియు సామాజిక బాధ్యత వంటి భావనలతో రూపొందించారు.ఈ కార్యక్రమం లో తమ వంతుగా సహాయ సహకారాలు ఇచ్చినటువంటి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులను, వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలియజేశారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురు వ్యక్తులకు 1 రోజు జైలు శిక్ష జరిమానా జరిమానా

**మన ప్రగతి న్యూస్/గజ్వేల్ డివిజన్ ప్రతినిధి:**
గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 27 మందికి ? 37,500/- వేల రూపాయల జరిమానా, ముగ్గురు వ్యక్తులకు 1 రోజు జైలు శిక్ష విధించడం జరిగింది.గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి,సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్,క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 27మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగ గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 27 మందికి ? 37,500/-వేల రూపాయల జరిమాన, ముగ్గురు వ్యక్తులకు 1 రోజు జైలు శిక్ష విధించారు.జైలు శిక్ష పడిన వారు
సిద్దిరాల సత్యం తండ్రి మైసయ్య, నివాసం కోనాపూర్ మండలం గజ్వేల్.జనగామ యాదగిరి తండ్రి నాగులు,నివాసం ముబారస్ పూర్, మండలం దౌల్తాబాద్.ప్యాట స్వామి తండ్రి కిష్టయ్య ఆర్ అండ్ ఆర్ కాలనీ వేముల ఘట్ గజ్వేల్ పట్టణం.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించ

## నేడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీ నిరసన కార్యక్రమం

**పద్మారావు మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు**



**మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి:**
ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మార్పీ ఎస్ ఎం ఎస్పి వి హెచ్ ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమము ఉన్నదని తెలిపారు. భారతదేశ ప్రధాన న్యాయమూర్తి బిజేఆర్ రామకృష్ణ పై దాడి చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవడం గురించి అలాగే తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పిస్తున్నందున అందరూ నాయకులు కార్యకర్తలు సమయాన్ని దృష్టిలో పెట్టుకొని రావలసిందిగా పిలుపునిచ్చారు. కంటి పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,రామగళ్ళ శివనందం మాదిగ ,ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



**మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద సితార ఫంక్షన్ హాల్ లో గూడూరు గ్రామ వాస్తవ్యులు తౌర్రి హరికృష్ణ కూతురు బారసాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.

## బీసీ బందును విజయవంతం చేయాలి.

**అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్.**



**మన ప్రగతి న్యూస్ /టేకుమట్ల**
బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి, విద్యా, ఉద్యోగం రాజకీయపరంగా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ, బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంధు కార్యక్రమాన్ని బీసీలు అందరూ కలిసి పాల్గొని విజయవంతం చేయాలనీ బీసీ సంఘాల ఐక్యవేదిక టేకుమట్ల మండల గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, పలువురు బీసీ నేతలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బంధు సందర్భంగా టేకుమట్ల మండలంలోని వర్తక, వ్యాపార, వాణిజ్యం దుకాణాల బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందుకు అందరూ సహకరించి ఒక్కరోజు బందును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలు మేలుకొని ఉద్యమిస్తేనే మన హక్కులు సాధించుకుంటామని అందుకు ప్రతి ఒక్క బీసీ రోడ్డుపైకి వచ్చి తమ నిరసన తెలిపి మద్దతు పలకాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు సదానందం, విశ్వకర్మ సంఘ మండల అధ్యక్షుడు ఆకోజు వరదాచారి, కుమ్మరి సంఘం గౌరవాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, నాయకులు యాదవ సంఘం నాయకులు
అబ్బేంగుల రాజయ్య, పలు కుల సంఘాల దర్జీ, ముదిరాజ్, రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశం



**మన ప్రగతి న్యూస్ / కుత్బుల్లాపూర్ :**
ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిరా ముఖ్య అతిథులుగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి. మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖరిగే, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు, కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చెయ్యడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అని తెలిపారు.అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి,అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## చిన్నారిని ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



**మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద సితార ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు తౌర్రి హరికృష్ణ - వైశాలిని ల కూతురు బారసాల వేడుకకు హాజరై చిన్నారి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మాజీ ఉపసర్పంచులు బద్ధం శేఖర్ రెడ్డి,బానోత్ నరేందర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపడాన్ని రద్దు చేయాలి



**-ఎంఈఓ కు భీమనపల్లి గ్రామస్తుల వినతి**

**మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:**
మండల పరిధిలోని భీమనపల్లి గ్రామ పాఠశాల నుండి ఇరువురు ఉపా ధ్యాయు లను డిప్యూటేషన్ పై పంపడాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం నాడు ఆ గ్రామస్తులు మండల విద్యాధికారి పి.ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. రద్దు చేయని యెడల- గ్రామస్తులం కార్యాలయాన్ని ముట్టడించి ,ధర్నా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సి.హెచ్ శేఖర్ ,కే. లింగస్వామి, రాములు , పి.వెం కటేష్ ,తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికపై అభిప్రాయ సమావేశం ఘనంగా



**మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్**
వైరా నియోజకవర్గంలోని ఏన్కూరు మండల కేంద్రంలో గురువారం కమ్మవారి కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నికపై అభిప్రాయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐసీసీ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా జరగగా, పార్టీ నియమాల ప్రకారం జాతీయ స్థాయిలో ఆవశ్యకమైన సూచనలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది.సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవళి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు పార్టీ బలోపేతం, ప్రజల మధ్య పార్టీ ప్రతిష్టను పెంపొందించడం, కార్యకర్తల సమన్వయం పై వివరంగా సూచనలు చేశారు.ఏన్కూర్, జూలూరుపాడు, కారేపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, సీనియర్, యువ, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య తలెత్తకుండా బ్రేకర్ ఏర్పాటు

**-ఏఈ సంపత్ రెడ్డి.**



**మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:**
ఎరడపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని ముత్తారం,తాడికల్ ఫీడర్లను వేరు చేయడానికి ప్రత్యేకంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లు తాడికల్ ఏఈ సంపత్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ విద్యుత్ లోపాలను వెంటనే గుర్తించి,సరఫరాను నిలిపివేసే అత్యాధునిక సర్క్యూట్ బ్రేకర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు,స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్లు వంటి సమస్యలు తలెత్తినప్పుడు బ్రేకర్ ఉపయోగపడుతుందన్నారు. ఒక ఫీడర్లో లోకం సంబంధించినప్పుడు మరో ఫీడర్లకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించడానికి బ్రేకర్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ గూడెంలో ప్రారంభమైన గుస్సాడి సంబరాలు



మనప్రగతి న్యూస్ //బింపూర్ :
ఆదివాసులు పవిత్రంగా భావించే పండగల్లో దీపావళి పండుగ ఒకటి దానితో పాటు వారి ఆచార సంప్రదాయ పద్ధతిలో వారం రోజుల పాటు నిర్వహించే గుస్సాడి దండోరా ఒకటి ఈ పండుగ ఆదివాసులకు చాలా పవిత్రమైన పండుగ. అటువంటి గుస్సాడి పండుగ బింపూర్ మండలం లోని వాడుగావ్ గ్రామం లో గ్రామ పెద్దలు మహాజన్ అలాగే గ్రామస్థుల సమక్షంలో గురువారం నాడు వీరి ఆరాధ్య దేవునికి అలాగే గుస్సాడి నృత్యనికి సంబదించిన నెమలి చక్రాలకు పూజలు నిర్వహించి గుస్సాడి దండారి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కనక దీపక్ కనక రాము పెందుర్ గోపాల్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయం సేకరించిన కాంగ్రెస్ పార్టీ

- పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గ,సైదాపూర్,చిగురుమామిడి కాంగ్రెస్ నాయకులు.
- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ.
- ఉత్సాహంగా జరిగిన కార్యక్రమం.



మన ప్రగతి న్యూస్/హుజురాబాద్:
సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



మన ప్రగతి న్యూస్/తరిగొప్పుల:
మండల పరిధిలోనీ అబ్దుల్ నాగారం,అక్కరాజుపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే రైతులు విక్రయించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## మద్యం మైకం లో భార్యను చంపినా భర్త



మనప్రగతి న్యూస్ //గుడిహత్నూర్.
గుడి హత్నూర్ మండలం లో నిశితాగొంది గ్రామానికి చెందిన సిడమ్ సంతోష్ అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి ఏ పనీ చేయకుండా రోజు మద్యం తాగటానికి అలవాటు పడ్డాడు అయితే గురువారం నాడు తాగటానికి డబ్బులు కావాలని భార్య లక్ష్మిబాయి తో గొడవ పడ్డాడు భార్య డబ్బులు ఇవ్వడానికి నిరకరించడం తో భర్త సంతోష్ ఆవేశం తో తుగిపోయి పక్కన ఉన్న గొడ్డలితో దాడి చేయడం తో లక్ష్మి బాయి అక్కడికిక్కడే మృతి చెందింది.

## 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్'

# రాష్ట్ర బంద్‌కు టీజేఏస్ సంపూర్ణ మద్దతు.

- ముక్కెర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ జన సమితి.



మన ప్రగతి న్యూస్/హుజురాబాద్
బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'- (బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు టీజేఏస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. 18 న జరిగే బంద్ కు ప్రజాస్వామికవాదు లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలుకాలని ముక్కెర రాజు విజ్ఞప్తి చేశారు.

## అగ్రవర్ణ నాటకాలు బయటపడ్డాయి

- ప్రభుత్వం వేసిన కేసు సుప్రీంకోర్టు కొట్టి వేసింది
- బందును ఉధృతం చేయాలని పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక



మన ప్రగతి న్యూస్ / వనపర్తి ప్రతినిధి
అగ్రవర్ణ నాటకాలు బయటపడ్డాయని, ప్రభుత్వం వేసిన కేసు సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ నెల 18, 19 జరిగే బందును ఉధృతం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ బీ సీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కై తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. బందును జయప్రదం చేయడానికి పలు సంఘాలను సంస్థలను మూడు జట్లుగా విడిపోయి అందర్నీ కలుస్తూ, మొదటి జట్టుగా ఉన్న మేము పత్రికా ముఖంగా మాకు సంఘీభావం తెలిపిన బీ.ఆర్.ఎస్, బిజెపి, సిపిఐ, టి.జన సమితి ఎమ్మార్పీఎస్, టిడిపి, పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు కొట్టి వేశారు. దీన్ని బట్టి చూస్తే వీళ్ళ నాటకాలు బయట పడ్డాయని తెలిసిందని అధికారంలో ఉండి కూడా పార్టీ పరంగా ఇస్తానని అనడం మోసగించడమేనని ఇది కచ్చితంగా ఖండించవలసిన విషయమేనని బీసీ సంఘాలు ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గౌనికాడి డ యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత....



మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి:
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఎల్లారెడ్డి గౌడ సంఘం కులస్తులు గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బ్రాహ్మణ పురోహితులతో పూజా కార్యక్రమాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు, పోతరాజుల విన్యాసాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గౌడ సంఘం కులస్తుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బాలకిషన్ బాలకిషన్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, కిషన్ గౌడ్, నారా గౌడ్, సిద్ధా గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రామవరం రేడియో కేంద్రంలో సుజాతనగర్ సీతంపేట గ్రామ వాసులకు ఘన సన్మానం



మన ప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం రేడియో కేంద్రంలో గురువారం ఒక విశిష్టమైన వేడుక జరిగింది. సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామపంచాయతీ గ్రామ వాసులు ప్రతి సంవత్సరం రేడియో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజలలో అవగాహన పెంచే కృషి చేస్తూ ఉండటంతో, రేడియో కేంద్ర అధికారులు వారిని ఘనంగా సన్మానించారు.సంవత్సరం పొడవునా ప్రతి రోజు ఉదయం 7 గంటలకు రేడియో కేంద్ర కార్యక్రమాలను విని, వాటిలోని ఉపయోగకరమైన సమాచారం గ్రామంలోని ఇతరులకు పంచే కార్యక్రమంలో వీరు భాగమవుతున్నారు. రేడియో ద్వారా సామాజిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యా, సాంస్కృతిక అంశాలపై అవగాహన కల్పించడంలో ఈ గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంలో రేడియో కేంద్ర అధికారి మాట్లాడుతూ సీతంపేట గ్రామ ప్రజలు రేడియోను కేవలం వినోద మాధ్యమంగా కాకుండా, జ్ఞానమాధ్యమంగా మలచుకున్నారు. వారి నిబద్ధత, చైతన్యం రాష్ట్రానికి ప్రేరణగా నిలుస్తుంది," అని అభినందించారు.గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామానికి ప్రత్యేకంగా స్మారక చిహ్నం అందజేసి, ప్రజలకు సత్కార పత్రాలు కూడా అందించారు.రేడియో కేంద్రాల ద్వారా సమాచారాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేయడంలో గ్రామీణ ప్రజల సహకారం ఎంత కీలకం అనేది ఈ సన్మానం ద్వారా మరోసారి నిరూపితమైంది.

## బి. అర్. ఎస్. కార్యకర్తని పరమర్శించినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



మనప్రగతి న్యూస్ //తలమడుగు :
తలమడుగు మండలం లోని చేర్లపల్లి గ్రామానికి చెందిన బి. ఆర్. ఎస్. కార్యకర్త అనక విలాస్ కిడ్నీ వ్యాధి తో బాధపడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రనికి చెందిన శ్రీ కృష్ణ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అయితే విషయం తెలిసిన వెంటనే గురువారం నాడు బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ హాస్పిటల్ వెల్లి బాధితుని పరిస్థితి తెలుసుకుని బాధితునికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బోథ్ ఏమ్మెల్యే అనిల్ జాదవ్ భారంపూర్ వీడీసీ ఛైర్మెన్ కేదారేశ్వర్ రెడ్డి అలాగే నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రాచ్చన్న గూడెంలో పోషణ మాసం కార్యక్రమం



- పోషణ లోపం లేని సమాజం కోసం అందరి కృషి చేయాలి
- సూపర్వైజర్ నాగమణి

మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లోని రాచన్నగూడెం పంచాయతీ రాచన్నగూడెంలో అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు వర్గెల తిరుపతమ్మ కీసరి వరలక్ష్మి కొండ్రు రాములమ్మ బంగారు కరుణ ఆకుల అరుణ కలిసి పోషణ మాసంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధికారినిసూపర్వైజర్ నాగమణి హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదని, ప్రతి అంగన్వాడీ టీచర్లు తన పరిధిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం వాటి వల్ల ప్రాముఖ్యతను గురించి వివరించాలి అని అన్నారు ఆకుకూరలు, పప్పు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్స్ విటమిన్స్ ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైన వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించాలని ,కోరారు అలాగే పోషణ లోపం లేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు బాలింతలకు సమతుల్య పోషకాహారం అలాగే ప్రతి గర్భిణీలోనే రక్తహీనత లేకుండా , ఐరన్, ప్రోటీన్స్ చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు ప్రతి ఒక్కరు గర్భిణీ దశ నుండి డెలివరీ అయ్యే వరకు 10-12 కేజీల బరువు పెరగాలని తప్పనిసరిగా ఇమ్యునైజేషన్, తగిన విశ్రాంతి అదనంగా ఫీడింగ్ లో తీసుకోవాలన్నారు అంతేగాక కీసర బాలికలలో రక్తహీనత నివారణకు ఇందిరమ్మ అమృతం లో మిల్లెట్స్, పల్లి పట్టి (చెక్కిస్) 15 రోజులకు ఒకసారి 15 పీసులు ఇవ్వడం జరుగుతుందని కిశోర బాలికలు వాటిని తీసుకొని హిమోగ్లోబిన్ ను పెంచుకోవాలని అన్నారు. అలాగే వెయ్యి రోజులు ప్రాముఖ్యత, రెండు సంవత్సరాల వరకు తీసుకునే జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జి కృష్ణ అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు దీనకుమారి, స్వప్న, సుహాసిని, లలిత, సోడే,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై నిలిచిన వర్షపు నీటి తొలగింపు



మన ప్రగతి న్యూస్/ మేడిపల్లీ

జగిత్యాల జిల్లా, భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలోని దుర్గమ్మ,మల్లన్న గుడికి,వ్యవసాయ యర్డు కి వెళ్లే మార్గం గత ఆరు మాసాలుగా కురిసిన వర్షలకు రోడ్డుపై నీరు నిలచి వాహనదారులకు రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారడంతో అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ స్పందించి స్వచ్ఛందంగా జెసిబి సహాయంతో రోడ్డుపై నిలిచి ఉన్న నీరును తొలగించి సమస్యను పరిష్కరించారు. వీరితోపాటు గ్రామ సభ్యులు కట్టా శేఖర్, సైదల రాజయ్య,గాజుల సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన



మన ప్రగతి న్యూస్/ఆత్మకూరు:

ఆత్మకూరు మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,అనారోగ్యంగా ఉన్నవారికి తగిన మందులు అందచేసి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచిస్తూ, దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా ఆకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన వారికి సిపిఆర్ ను ఎలా చేయాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ పుష్పలీల, ఎంపీహెచ్ఎస్ సంపత్,రాజ్యలక్ష్మి, ఏఎన్ఎంలు ఎల్లమ్మ, ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణ కొరకే గాలికుంటు నివారణ టీకాలు



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండలంలో పశువుల సంరక్షణ కొరకే గాలికుంటు నివారణ టీకాలు వేసునట్లు పశు వైద్యాధికారి సంతోష్ కుమార్ అన్నారు. గురువారం జాతియ పశు ఆరోగ్య సంరక్షణలో బాగాంగా మండలంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ప్రతి గ్రామాన అక్టోబరు16నుండి నవంబర్ 15 వరకు పశువులకు టీకాలు వేస్తామన్నారు. ప్రతిరోజు ఒక ఊరు చోప్పున పశువైశ్య బృందము పర్యటించనున్నారని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టీకా వేయడం వల్ల పాలు తగ్గిపోతావి అనేది ఆపోహ మాత్రమే ఒక్కటి లేద రెండు రోజులు మత్రం కొద్ధిగా నలతగా ఉండడం సహజం కానీ ఒక్కసారి గాలి కుంటు వ్యాధి సోకిథే ఆ పశువుల జీవితం అంతా తన పాల దిగుబడిని కోల్పోతుంది.కావున రైతులు అపోహలు వదిలి సిబ్బంధికి సహకరించగలరని కోరారు. చిల్లరిఫీ గ్రామంలో 80 ఆవులు, 125 గేదెలకు టీకాలు వేశారు.ఈకార్యక్రమంలో గోపాలమిత్ర అహ్మద్, అటెండర్ గణపతి, పాడి రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పనులను పరీక్షించిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ గులే సోమన్న



మనప్రగతి న్యూస్// ఇచ్చోడా :

ఇచ్చోడా మండలం లోని కొక్కస్ మన్నూర్ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బాబా సాహెబ్ విగ్రహ నిర్మాణం పనులను ఎస్. బి. ఐ. బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ గులే సోమన్న గురువారం నాడు గ్రామస్థులని అడిగి తెలుసు కున్నారు. అలాగే నిర్మాణ సభ్యులకు తగు సూచనలు ఇచ్చారు.అనంతరం గ్రామం లో ఉన్న బుద్ధవీహార్ ని సందర్శించారు. ఈ కార్యక్రమం లో బీమ్రావు పాటిల్ గులే సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

- జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/మేడిపల్లి:

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్లను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు- లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఏనుగంటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మన ప్రగతి న్యూస్/ పిట్లం:



నేడు పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు రెండు రోజులపాటు కొనసాగుతాయని అన్నారు. ఉదయం 10 గంటలకు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు,ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఆదివాసీలకు అడుగడుగునా అన్యాయమే

- ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తక్షణమే తొలగించాలి
- తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో
- ములకలపల్లి మండల అధ్యక్షుడు మీడియం నారాయణ డిమాండ్



మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తుడుందెబ్బ ముల్లకలపల్లి మండల అధ్యక్షులు మీడియం నారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కూ వినతి పత్రం అందజేశారు. 1976 సంవత్సరం తరువాత చట్ట సభల ఆమోదం లేకుండా యస్టీ జాబితలో లంబాడీలను కలపడం జరిగింది. లంబాడీలకు 149 జీవో ద్వారా విద్య నేర్చుకోవడానికి మాత్రమే అవకాశం కల్పించబడింది.కానీ ఏజెన్సీ దృవీకరణ పత్రం 1950 నుండి యస్టీ జాబితాలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వాలని రాజ్యంగం చెబుతుంది. రాజ్యంగం ప్రకారం కాకుండా లంబాడీలకు ఏజెన్సీ దృవీకరణ పత్రాలు తప్పుడు పద్దతులో ఇవ్వడం జరుగుతుంది. కావున ఏజెన్సీ దృవీకరణ పత్రాలు లంబాడీలకు నిలుపుదల చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కోరుతుంది. లేని పక్షంలో రాజ్యంగం ప్రకారం కోర్టులో సవాల్ చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు , కొండ్రు ప్రసాద్ బాబు , కాక బాబూరావు, ఊకె నాగేశ్వరావు , దుబ్బ నరసింహారావు, కుంజ రామూర్తి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



మన ప్రగతి న్యూస్/మేడిపల్లి:

జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు (18) సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని ఇంస్టాగ్రామ్ లో గాని పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం 17 అక్టోబర్ 2025

## కృషి విజ్ఞాన కేంద్రం రైతు సేవలో ముందుంటుంది

- నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం




**మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి**
కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం వారు ములకలపల్లి మండలములో సూరంపాలెం గ్రామంలో నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో వరి పంటలో డబ్ల్యూ జి యల్ 44 సిద్ధిరకం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టీ. భరత్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు తెలంగాణ ప్రభుత్వము సంయుక్తంగా క్వాలిటీ సీడ్ ఫర్ విలేజ్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం మొత్తం లో నిర్వహించి దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వరి రకాలు డబ్ల్యు జి యల్ 44 మరియు డబ్ల్యూ జి ఎల్ 1537 అదేవిధంగా పెసరలో ఎంజిజి 295 రైతులకు 834 కిట్లను అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కిలక పాత్ర పోషిస్తుంది అని చెప్పారు అదేవిధంగా వరిలో చీడ పీడల యాజమాన్యం గురించి మరియు వరిలో నేరుగా వెదజల్లే పద్ధతుల గురించి వివరించడం జరిగింది.డాక్టర్ హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు సేవ చేయడానికి వివిధ రకాల సాంకేతిక పద్ధతుల్ని మరియు సమయానుగుణంగా శిక్షణ కార్యక్రమాలతో పాటు నాణ్యమైన వంగడాలని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు మరియు విత్తనము రైతన్నకు నేస్తంగా ఉండాలంటే రైతు క్షేత్రాలలో విత్తన ఉత్పత్తి చేస్తూ తోటి రైతులకు నాణ్యమైన విత్తనాన్ని రైతులు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి. రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మరియు 20 మంది రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది. అవగాహన కార్యక్రమం అయిన తర్వాత డబ్ల్యూ జి యల్ 44 సిద్ధిరకం వేసిన క్షేత్రాన్ని శాస్త్రవేత్తలతో పాటు సందర్శించడం జరిగింది

## ప్రభుత్వ నిర్ణయానికి సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



**మన ప్రగతి న్యూస్/ బాన్సువాడ డివిజన్:**
పాన్సోడ మండలం బోర్లం గ్రామ ఉపాధ్యాయులు గురువారం ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయానికి ఆకుపచ్చ బ్యాడ్జీలు ధరించి తమ మద్దతు తెలిపారు.ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను నోడల్ ఆఫీసర్ గా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో కు విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆకుపచ్చ బ్యాడ్జ్ లు ధరించి తెలంగాణ ప్రభుత్వం కు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ నోడల్ ఆఫీసర్ భాధ్యతలను ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారిచేయడం సంపూర్ణ%శీ%గా ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తు%శీ%దని అన్నారు. అదేవిధంగా నెలకు ఒకసారి నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాల నిర్వాహణను, బాధ్యతలను కూడా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని,ఇదే స్ఫూర్తితో రాబోయే రోజులలో ఎస్ జి టి ఉపాధ్యాయులు అందరూ ఐక్యంగా ఉద్యమించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సాయిరాం, చైతన్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికల శుభ్రతా కార్యక్రమం చేపట్టిన కార్పొరేటర్



**మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి**
రానున్న దీపావళి మరియు ఆల్ సోల్స్ డే సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ హిందూ మరియు క్రైస్తవ స్మశానవాటికలలో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మున్సిపల్ సిబ్బంది సహాయంతో స్మశానవాటికలను శుభ్రం చేయించి, వీధి దీపాల ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ పూర్వీకులను స్మరించుకోవడం ప్రతి కుటుంబానికి ఒక పవిత్రమైన కర్తవ్యము. దీపావళి రోజు హిందూ సోదరులు తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద దీపాలు వెలిగించి, పూలతో అలంకరించి కుటుంబ సమేతంగా గడుపుతారు. అలాగే క్రైస్తవ సోదరులు కూడా ఆల్ సోల్స్ డే నాడు తమ కుటుంబంలో మృతులైన వారిని స్మరించుకుంటారు. అందుకే ఈ రెండు వేడుకల సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్మశానవాటికలను శుభ్రంగా ఉంచే చర్యలు తీసుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**మన ప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్:**
జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు.పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్



నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భన



సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ( డీఎస్ఏ తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం%-%భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18న బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

- 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా పోరాటం ఆపేది లేదు
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ కుట్ర వల్లే రాజ్యాధికారానికి దూరంగా బీసి లు
- భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ నాయకులు

**మన ప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్:**
తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా సెక్రటరీ కూడిక్యల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ (బీసీ జాక్) కన్వీనర్ గా కొదుమూరి సత్యనారాయణ, కో-కన్వీనర్ గా కవుడాగాని శ్రీనివాస్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా అంకినీడు ప్రసాద్, కూడిక్యల సమ్మయ్య, గుమలాపురం సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, బండి రాజు గౌడ్, కుదురుపాక మీనాక్షి, భూపతి శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, మహంకాళి బిక్షపతి, మాదా శ్రీరాములు కొప్పెల్లి మునిల, తాంద్ర వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 42శాతం వాటా దక్కేవరకు తాము పోరాడతామని, రేపటి బంద్ కు అన్నీ రాజకీయ పార్టీలతో పాటుగా, విద్యా, యువజన, వర్తక సంఘాల నుండి మద్దతు తెలిపి ఉదయం 10 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన భారీ ర్యాలీలోపాల్గొనాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన




బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల బీసిలు నష్టపోతున్నారని, గవర్నర్ దగ్గర బిల్లు ఆగిపోవడం వల్లే నేడు ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి కేంద్రానికి పంపించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలయ్యేలా చూడాలన్నారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చినతీర్పునుపరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- బీసీ సంఘాల డిమాండ్

**మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:**
జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు అరవై శాతం బీసీలు ఉన్నప్పటికీ వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అత్యల్ప జనాభా వర్గాలు అధికారంలో కొనసాగుతుండటానికి కారణం బీసీలలో ఐకమత్యం లేకపోవడమేనని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా బీసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదగనివ్వకుండా రాష్ట్రంలోని పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లలో బీసీలకు తగిన వాటా కల్పించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు.ప్రభుత్వం



చిత్తశుద్ధితో బీసీలకు వాగ్దానం చేసిన రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ, ఈ నెల 18వ తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో బీసీ సోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు, వర్ధబోయిన బాబూరావు, మోరెబోయిన కృష్ణ, దేసిన్ని గణేష్, కొంటు సాంబయ్య, ఇజం దేవదాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- న్యాయమైన పోరాటానికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు
- రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఆపార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా రమేష్ రాజా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపకపోవడం ద్రోహమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించకపోవడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. 42 శాతం పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్ అమలుకై ఉద్యమాలు వస్తున్నాయని, వాటికి సంపూర్ణ మద్దతు తమ పార్టీ తెలియజేస్తుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ పై పాల్గవర్గ పార్టీలకు చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు.బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలుపై రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, పార్లమెంట్లో చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, నాయకులు తూర్పాటి సారయ్య, గాదేపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా కేంద్ర నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాస్తారోకో

- చింతకింది కుమారస్వామి బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి




మన ప్రగతి న్యూస్/నల్లబెల్లి
మండలంలోని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకారం అమలు చేయాలని రాస్తారోకో నిర్వహించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం అసెంబ్లీలో చేసిన స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి నెలలు గడుస్తున్నా మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నదనీ కుమారస్వామి అన్నారు . మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిపిఐ -బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర సమితిల పిలుపుమేరకు బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు చీకటి ప్రకాష్, మేడిపల్లి రాజు,జక్కుల కార్తీక్,దిండు భరత్ ,ఎండి సద్దాంలతో కలిసి నల్లబెల్లి మెయిన్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ బీసీ హక్కుల సాధన ఈ కార్యక్రమంలో కుమారస్వామి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు సాధించేంత వరకు బీసీ కులాలన్నీ రాజకీయాలకతీతంగా ఉద్యమించాలన్నారు. ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతును ఇస్తున్నామన్నారు .ఈబందుకు వ్యాపార వాణిజ్య వర్గాలు, ఉద్యోగులు , మేధావులు, యువకులు సంపూర్ణంగా సహకరించి బీసీలకు రిజర్వేషన్లు దక్కడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూస కుమారస్వామి ,రాజన్న, రాపర్తి సంపత్,మాటూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారులకు ఫన్,స్పీడ్ మాథ్స్ పై అవగాహన కార్యక్రమం



మనప్రగతి న్యూస్/రామన్నపేట:
మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు తెలుగు విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్, గణితావధాని ఈ.చంద్రయ్య విద్యార్థులకు ఫన్ మాథ్స్, స్పీడ్ మాథ్స్, బేసిక్స్, ఈజీ మాథ్స్ పై అవగాహన కల్పించారు.మాథ్స్ అంటే భయం పోగొట్టేలా, కాంపిటీషన్ ఎగ్జామ్ లలో , నిత్యజీవితంలో మాథ్స్ సులభంగా చేయడం, బేసిక్స్ పైశిక్షణనిచ్చి వారిచే గణితం చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథ్స్ పై భయం వదిలి ఇష్టంతో సులభంగా మాథ్స్ చేయాలని పాఠశాల గెజిటెట్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు కుక్కడపు రమేశ్, తిరుమల్ రెడ్డి,వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల,సరోజ, పాల్వంచ హరికిషన్, గణేశ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ గురుకులాల్లో 81 ఖాళీ సీట్ల భర్తీ

- దరఖాస్తుకు అక్టోబర్ 23 తుది గడువు
- 5 నుండి 9వ తరగతి వరకు ఖాళీలు
- టీజీ సీఈటి అర్హులకే మొదటి ప్రాధాన్యత
- కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

మన ప్రగతి న్యూస్ / వనపర్తి ప్రతినిధి
జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేస్తున్నట్లు, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బాలురు, బాలికల పాఠశాలల్లో కలిపి మొత్తం 81 సీట్లు ఖాళీగా మిగిలి ఉన్నాయని తెలిపారు. మదనాపురం, వీపనగండ్ల మండలాల్లోని బాలుర పాఠశాలల్లో, అదేవిధంగా బాలికలకు సంబంధించి కొత్తకోట, గోపాల్పేట, పెద్దమందడి మండలాల్లోని పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ మిగిలిన ఖాళీల భర్తీ కోసం టీజీ సీఈటి ప్రవేశ పరీక్షలు అర్హత పొందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాత తదుపరి ఇంకా మిగిలిన ఖాళీలు



ఉ ం టే ఎ ీ రీ క ్ష రాయనటువంటి విద్యార్థులను డ్రా పద్ధతిలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### కలెక్టరేట్ లోని హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులు చేసుకోవచ్చు

అర్హత గల విద్యార్థులు అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ నందు సంప్రదించి ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు తో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టీజీ సీఈటి సెట్ హాల్ టికెట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు వెంట జతపరిచి ఇవ్వాలని తెలియజేశారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫోన్ ద్వారా త్వరలో సమాచారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. మదనపురం, వీపనగండ్ల మండలాల బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఖాళీలు. ఐదో తరగతిలో ఎస్సీ కేటగిరి 3, ఎస్టీ 1, బీసీ 2, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 9 ఖాళీలు ఉన్నాయి. ఆరో తరగతిలో ఎస్సీ కేటగిరి 7, ఎస్టీ 1, బీసీ 1, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 12 ఖాళీలు ఉన్నాయి.ఏడో తరగతి లో ఎస్సీ కేటగిరి 1, మైనారిటీ 1 మొత్తం 2 ఖాళీలు ఉన్నాయి, 8వ తరగతి లో ఎస్సీ కేటగిరి 7, ఎస్టీ 1, మైనారిటీ 1 మొత్తం 9 ఖాళీలు ఉన్నాయి, 9వ తరగతిలో ఎస్సీ కేటగిరి 9, ఎస్టీ 2, బీసీ 1, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 15 ఖాళీలు ఉన్నాయి, గోపాలపేట, కొత్తకోట, పెద్దమందడి మండలాల బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఖాళీలు. ఐదో తరగతిలో ఎస్సీ కేటగిరి 4, ఓసీ 1, మైనారిటీ 1 మొత్తం 6 ఖాళీలు ఉన్నాయి, ఆరో తరగతిలో ఎస్సీ కేటగిరి 4, ఎస్టీ 1, ఓసీ 3, మొత్తం 8 ఖాళీలు ఉన్నాయి, ఏడో తరగతి లో ఓసీ 1, మైనారిటీ 1 మొత్తం 2 ఖాళీలు ఉన్నాయి, 8వ తరగతి లో ఎస్సీ కేటగిరి 6, ఎస్టీ 1, బీసీ 4, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 14 ఖాళీలు ఉన్నాయి,9వ తరగతిలో ఎస్సీ కేటగిరి 2, బీసీ 2, మొత్తం 4 ఖాళీలు ఉన్నాయి.

## కార్పొరేట్‌లకు దేశ సంపదను

# దోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదే

- ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ అహర్నిశలు కృషి
- విఎస్. బోస్, సీపీఐ
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి
కార్పొరేట్ లకు దేశ సంపదను దోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదేనని, ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ అహర్నిశలు కృషి చేస్తున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు. సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి సమావేశం గురువారం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ధర్మేంద్ర అధ్యక్షతన జరగగా, బోస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశం సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం గడిచిన 12ఏండ్ల కాలంలో బడా కార్పొరేట్ లకు 15లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అక్రమంగా దోచి పెట్టిన నీచ చరిత్రను మూటగట్టుకున్నారని వారు ధ్వజమెత్తారు. గతంలో బడా కార్పొరేట్ శక్తులు ప్రభుత్వం కు 37శాతం పన్ను కడితే, ఈ బీజేపీ హయాంలో దానిని 16శాతానికి తగ్గించారని, దీని కారణంగా దేశ సంపదకు 9లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. బడా కుబేరులకు యథేచ్ఛగా రాయితీలు ప్రకటించి, సామాన్యుల జీవన పరిస్థితులను దేశ వ్యాప్తంగా దుర్భర స్థితికి మార్చిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదని వారు దుయ్యబట్టారు.మోడీ




140కోట్ల ప్రజానీకానికి ప్రధాని కాదని, ఒక శాతం ఉన్న నల్ల కుబేరులకు ప్రధానిగా మారారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూస్తూ, కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ ఎందుకు వేస్తున్నాడో స్పష్టం చేయాలన్నారు. అందుకే సీపీఐ జాతీయ స్థాయిలో ప్రజలు, కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నదని తెలిపారు.ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కార సాధనకు ఉద్యమాలు నిర్మిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని, వీటిని మండలాల వారీగా గుర్తించి పోరాటాలకు సిద్ధం అవుతున్నామని, అదే విధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ ద్వారా పోటీలో ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ప్రధాన అజెండా అని వారు అన్నారు. బీసీ బిల్లును బీజేపీ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థ ద్వారా నష్టపరుస్తున్నదని, అందుకే రాష్ట్రంలో బీజేపీ నాయకులను ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జి.సాయిలు గౌడ్,జీ. దామోదర్ రెడ్డి,స్వామి, శంకర్,లక్ష్మి, కిషన్, హరినాథ్, శ్రీనివాస్, సత్యప్రసాద్, జి.కృష్ణ,నిమ్మల నర్సింహా, కౌన్సిల్ సభ్యులు దశరథ్, యాదయ్య, యాదగిరి, పరమేశ్వర, మాధవి, ప్రమీల, రమేష్, నరేంద్ర ప్రసాద్, బాపిరాజు, రాములు, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చూపిన ఆశ్రమ విద్యార్థులు

మన ప్రగతి న్యూస్/ఏన్కూర్
ఏన్కూరు మండల కేంద్రంలో రెండు రోజులపాటు నిర్వహించిన పాఠశాలల స్థాయి మండల క్రీడల్లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, మూలపోచారం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డియస్. నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏ. సుస్మిత, డిప్యూటీ వార్డెన్ బి. రవి తెలిపారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలలో గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి అన్నారు. విద్యార్థులు జోనల్, జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.మూలపోచారం పాఠశాల విద్యార్థులు అండర్-17 బాలుర వాలీబాల్,



అండర్-14 బాలుర వాలీబాల్‌లో ప్రథమ స్థానం, అండర్-17 ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించారు. అథ్లెటిక్స్ విభాగంలో అండర్-17 వంద మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెల్లో కే. దేవ ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నారు. లాంగ్ జంప్ విభాగంలో బి. మహేందర్ ప్రథమ స్థానం, కే. దేవ ద్వితీయ స్థానం సాధించారు.జోనల్ స్థాయి క్రీడలకు ఈ పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రవి, బి. శోభన్, కే. శ్యామల, బి. సింగ్యా, వి. రమేష్, జె. నాగేశ్వరరావు, టి. హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

- వైద్య అధికారి పి.బి ఆచార్య.



మన ప్రగతి న్యూస్/నల్లబెల్లి
ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలని నల్లబెల్లి వైద్య అధికారి పిబి ఆచార్య, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ డిఆర్పి ఎండి ముస్తాక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవి పై అవగాహన ర్యాలీని వైద్య అధికారి ఆచార్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారానే వ్యాప్తి చెందుతుంది అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు చిరంజీలు, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రులకు పుట్టే పిల్లలకు వ్యాపిస్తుందని అన్నారు. మరి ఏ పద్ధతుల ద్వారా హెచ్ఐవి వ్యాపించదు. హెచ్ఐవి వారిపట్ల వివక్షత చూపకుండా మనలో ఒకరిగా ఆదరించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన వివో మీటింగులో డిఆర్పి ముస్తాక్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎస్.టి.ఐ వ్యాప్తి, నివారణ మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ మిల్క్ వర్కర్ స్కీం ప్రతినిధులు సామల వీరన్న, జరుపుల లింగన్న, మురళి, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన బొక్క జైపాల్ రెడ్డి



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్ పట్టణ చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ సోదరుడు పిట్టల బాలరాజ్ అనారోగ్యంతో మరణించగా,వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తంతరపల్లి అంజయ్య గౌడ్,మంచాల రవికుమార్,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బద్ధం శేఖర్ రెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అమృతం శివకుమార్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కార్మికుల ధర్నా



మన ప్రగతి న్యూస్/ బాన్సువాడ డివిజన్:
బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలంటూ పనిచేస్తున్న కార్మికులు గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు గురువారం ఆస్పత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. నాలుగు నెలలుగా వేతనాలు బకాయి చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద దసరా, దీపావళి పండగల వేళ కుటుంబాలను పోషించడం కూడా కష్టంగా మారిందని, కుటుంబ అవసరాల నిమిత్తం అప్పులు చేసి రోజువారీ ఖర్చులు వెళ్లదీసుకుంటున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. తమకు వేతనాలు చెల్లించని పక్షంలో విధులు ఎలా నిర్వహించ లేమని వారన్నారు.ప్రభుత్వం, కాంట్రాక్ట్ ఏజెన్సీలు తమ కష్టాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక

# సదుపాయాలు కల్పించడంలో విఫలమైన ఎమ్మెల్యే

- 120 సర్వే నెం. ప్రభుత్వ భూమిని సర్వే చేయించలేని ఎమ్మార్వో
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ వాటిని పేదలకు ఇచ్చే కాడ,అందులో మౌళిక సదుపాయాలు కల్పించే కాడ స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యాడని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.గురువారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పేదలతో జరిగిన సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మౌళిక సదుపాయాల కోసం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో నాలుగు కోట్ల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నచోట మౌళిక సదుపాయాల కోసం పనులు చేపట్టామని ప్రకటించాడే తప్ప,కొండమడుగులో ఇంచుమందం పని కాలేదని అన్నారు.తక్షణమే విద్యుత్తు,మంచినీళు ,,డ్రైనేజీ,రోడ్లు వెంటనే పూర్తిచేసి ఆ 30 ఇండ్లు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని సర్వే నెం.120 లో గల ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దురాలు పెట్టి దారి సమస్యని పరిష్కరించాలని,సర్వేయర్ తో సర్వే చేయించాలని స్థానిక ఎమ్మార్వోతో సిపిఎం నాయకత్వం మాట్లాడినప్పటికీ రేపు,మాపు అని కాలయాపన చేస్తున్నారని అన్నారు.వెంటనే సర్వేయర్ తో సర్వే చేయించి,రెండో దశలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం ప్రజా పాలన సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో ఇండ్ల స్థలాలు,ఇండ్లు లేనటువంటి పేదలు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్లైన్లో నమోదు కానటువంటి వారు గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశం కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి ఎరుకలి బిక్షపతి,నాయకులు శివగల్ల పాండు,చీర నగేష్,ఎండి ఫక్రుద్దీన్,సొప్పరి జంగమ్మ,మీసాల వరలక్ష్మి,వాకిటి అంజమ్మ,సొప్పరి లావణ్య,అనరాసి మంజుల,రాంపల్లి లలిత,పెంటబోయిన ఉమాదేవి,పద్మ,భాగ్యమ్మ,అనరాసి మౌనిక,బండారి రాము,దాసరి సూర్యవతి,కొత్తపల్లి మంగ,సొప్పరి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తిమ్మాపూర్ నివాసి మృతి

- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన రామకృష్ణాపూర్ పోలీసులు




మనప్రగతి న్యూస్/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైస్ట్ పాఠశాల దగ్గర15/10/2025 రోజున రాత్రి సుమారుగా 08:00 గంటలకు మంచిర్యాల నుండి మందమర్రి వైపు వెళ్లే నేషనల్ హైవే రోడ్డుపై బీమా సుధాకర్ తండ్రి నరసయ్య ,వయస్సు ,65 సంవత్సరాలు,కులము:– మున్నూరుకాపు,వృత్తి,బిజినెస్, నివాసం,తిమ్మాపూర్,అను వ్యక్తి తను నివాసం ఉండే అపార్ట్మెంట్ లోని గణేష్ కిరాణం షాపు పని మీద వెళ్లినాడని,పని ముగించుకొని తిరిగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి తిరిగి వస్తుండగా,అదే సమయంలో మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపునకు వెళ్తున్న ఒక ఆటోను దాని డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఆటోతో ఢీ కొట్టగా భీమా సుధాకర్ కింద పడిపోయినాడనీ,ఇట్టి ఆక్సిడెంట్ విషయం తెలిసిన వెంటనే వరుసకు బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ వచ్చి తన కారులో సుధాకర్ ను చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ పరిశీలించి సుధాకర్ మరణించాడని నిర్ధారించగా,మృతుని బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన 18న బీసీ బంద్ రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాలి

- డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్.



మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్, నాచారం ప్రతినిధీ
హైదరాబాద్ బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశం. రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ బీసీల అన్యాయాన్ని సహిస్తం. కొట్లాడి రిజర్వేషన్ సాధించు కుంటాం కానీ అవమానిస్తే సాహిచం. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయం సుప్రీం కోర్టుకు వ్యతిరేకం భారత దేశ చెరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత చరిత్రలో బీసీలపై అన్యాయంగా అడ్డు కుంటున్న అగ్రకులాలు మొట్ట మొదటి సారిగా స్టే ఇచ్చరు బీసీ 42% రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డీల్లి లోని జెంతర్ మంతర్ వద్దా పెద్ద ఎత్తిన మహా ధర్నా చేసి బీసీల కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి రాష్ట్రపతి కి నివేదిక సమర్పించి బీసీ 42% ఇస్తూ ఎలక్షన్ నోటిఫికేషన్ చట్టబద్ధంగా ఇచ్చారు హర్షించదగ్గ విషయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా ఉన్నారు ఈ నెల 18 న తెలంగాణ రాష్ట్రం బందుకు పిలుపునిస్తున్నామని బీసీ బిడ్డలు ప్రతి ఒక్కరు బీసీ బందులో పాల్గొనాలని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జా సత్యం, జాతీయ ప్రధాన కార్యదర్శి అనురాధ తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ, బీసీ సంక్షేమ సంఘం స్టూడెంట్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్, డాక్టర్ ఏం కే రాజేష్, ఏడుకొండలు యాదవ్, శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సిపిఐలో చేరిక

- సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది
- పోరాటాలు, ఉద్యమాల ఫలితమే సిపిఐకి జనాదరణ
- గ్రామాల అభివృద్ధి, మౌలికవసతుల కల్పనపై దృష్టి సారించాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



మన ప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ :
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ధీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో డేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై ద్రుష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిస్కారానికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి



మనప్రగతి న్యూస్ / నర్మేట :
మండల కేంద్రంలోని హనుమంతపురం, వెల్దండ గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత ప్రారంబించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ దాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులు మ్యాచర్ శాతం మెయింటైన్ చేసిన వెంటనే ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే కు వివరించగా... వెంటనే స్పందించి ఎటువంటి సమస్యలు,ఇబ్బందులు కలగకుండా ఉండడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏపిడి నూరద్దీన్,ఎమ్మార్వో మొయిసిన్, సీఐ అబ్బయ్య, ఎస్సై నగేష్,ఏపీఎం ప్రమీల,సీసీ లు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

మన ప్రగతి



## అంగీకార్ 2025 కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమం

- నాగారంలో ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపాలిటీ



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

నాగారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే అంగీకార్ 2025 కార్యక్రమం గురువారం సుర్వి బాబయ్య గౌడ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రధానమంత్రి స్వనిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ, ప్రతీ పథకం ప్రయోజనాలు గురించి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల మేళవింపు ఎలా కలుగుతుందన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ప్రజల ప్రశ్నలకు అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. ప్రజలు కార్యక్రమాన్ని సానుకూలంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి రాజ్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్ట్రీట్ వెండర్లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం




మన ప్రగతి న్యూస్/ బాన్సువాడ డివిజన్:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి డిసిసి అధ్యక్షుడి ఎంపికలో భాగంగా ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్, రాజ్యసభ ఎంపీ రాజ్ పాల్ ఖరోలాకు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్ పాల్ ఖరోలాకు పోచారం భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గంతో పాటు నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




మన ప్రగతి న్యూస్ / దమ్మపేట :

దమ్మపేట మండలంలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతను నిర్వర్తించాలని దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చైతన్యం పేరుతో నెల రోజుల పాటు దమ్మపేట మండలం వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే గురువారం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అక్టోబర్ నెలలో నెల రోజుల పాటు పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాద్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దమ్మపేట మండలంలో గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్ధాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, బాలస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకే పెద్ద....మున్సిపాలిటీ వేతనాలు దిబ్బ

- నూతన మున్సిపాలిటీగా జిన్నారం
- జిన్నారం మున్సిపాలిటీని వెంటాడుతున్న నిధుల కొరత
- గత 5 నెలలుగా పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించని వైనం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికులు



మన ప్రగతి న్యూస్/జిన్నారం

జిన్నారం మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలలుగా జీతాలు లేవని, జీతాలు రాకపోతే బతుకు భారం అవుతుందని కార్మికులు వాపోయారు. ఆకలి బాధను అనుకొని పరిసరాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అందిన చోటల్లా అప్పులు చేసిన కార్మికులు కొత్త అప్పులు పుట్టక కుటుంబాలను పస్తులు ఉంచవలసి వస్తుందన్నారు. ఎండ, వాన, చలి, లెక్క చేయక తెల్లారక ముందే చీపురు తట్టలు పట్టుకొని వీధుల్లోకి వెళ్లి చెత్తను మురుగును శుభ్రం చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కార్మికులు అంటున్నారు. గత ఐదు నెలలుగా వేతనాలు అందకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికులకు రక్షణ పరికరాలైన బ్లౌజులు, బూట్లు, మాస్కులు, సబ్బులు శానిటైజర్ వంటివి ఇవ్వకుంటే ఏ విధంగా పనిచేయాలని అధికారులను ప్రశ్నించారు. ఐదు నెలలుగా జీతాభత్యాలు రాక దసరా పండుగను జరుపుకోలేక పోయామని పరిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు తమ ఆవేదనను అర్థం చేసుకొని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### కాళ్లు మొక్కుతాం జర మాకు జీతాలు ఇప్పించండి సారు



పొట్ట చేత పట్టుకొని పనులు చేస్తున్నాం ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నాం ఒకటి కాదు రెండు కాదు గత ఐదు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా సతమతమవుతున్నాం జీతాలు ఇప్పించండి మహా ప్రభు అని మొరపెట్టుకున్న పట్టించుకుని నాధుడే లేరు తిండి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

**సాలమ్మ పరిశుద్ధ కార్మికురాలు**

### నూతన మున్సిపాలిటీగా ఏర్పడి రెండు నెలలు

ఇటీవల కొత్తగా ఏర్పడిన జిన్నారం మున్సిపాలిటీ సమస్యలతో సతమతమవుతుంది. గ్రామ పంచాయతీగా ఉన్న మండలాన్ని ప్రభుత్వం మున్సిపాలిటీ గా మార్చడంతో సమస్యలు మాత్రం తీరలేదు. పైగా ఆదాయ వ్యాయాలు పక్కన పెడితే పారిశుద్ధ కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు నెలల కింద జిన్నారం మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపల్ కు నిధులు లేవు ప్రస్తుతం మున్సిపల్ అస్తవ్యస్తంగా మారింది.

### ఇల్లు గడిచే పరిస్థితి లేదు

మా గ్రామంలోని పారిశుద్ధ కార్మికుల పనిచేస్తున్న మాకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు ఇల్లు గడిచే పరిస్థితి కూడా లేదు ఈ విషయంపై ఉన్నత అధికారులను అనేకసార్లు సంప్రదించిన, విన్నవించిన పంచాయతీ నిధులు లేవంటూ దాటేవేస్తున్నారు. ప్రభుత్వం పంచాయతీకి నిధులు విడుదల చేశారన్న సమాచారం తెలుసుకొని సంబంధిత అధికారులను సంప్రదించాం కానీ మాకు ఆనందం ఎక్కువసేపు నిలవలేదు అధికారులు మా వేతనాలు చెల్లింపు పై స్పష్టమైన హామీ ఇవ్వలేదు.



ఐదు నెలలుగా జీతాలు రాక డాక్టర్ గ్రూపులు కట్టలేక ఇంటిలో నిత్యవసర వస్తువులు లేక ఇంటి రెంట్లు కట్టక బతుకు భారమవుతుందని పారిశుద్ధ కార్మికులు తమ గోడును వెల్లబోసుకున్నారు. మా జీతాలు మాకు సాకాలంలో చెల్లించాలని కోరారు.

**బాల్నరసమ్మ పారిశుద్ధ కార్మికురాలు జిన్నారం మున్సిపాలిటీ**

## విద్యార్థులతో ప్రతిజ్ఞ ఎస్సై మధు ప్రసాద్

- మాదకద్రవ్యాల రహిత సమాజా నిర్మూలన కొరకు



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

ములకలపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో టేషన్ ఎస్సై మధు ప్రసాద్ “చైతన్య” తదస్తు డ్రగ్స్ యుద్ధం లో భాగంగా ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు కొంత అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులు పౌరులందరూ డ్రగ్స్ ఉచిత జనరేటర్ గా ఉండాలని డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు ఆరోగ్యం చెడిపోవడం డ్రగ్స్ అధికంగా తీసుకోవడం వల్ల శరీరకంగా మానసికంగా నష్టపోతారని డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని దాని కోసం విద్యార్థులందరూ కృషి చేయాలని డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటే పోలీసులకు తెలియపరచాలని విద్యార్థులను కళాశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు అది అలా ఉండగా ఏ విద్యార్థులను బాల్య వివాహాలు చేసుకోవడానికి వీల్లేదని చేసుకుంటే వచ్చే నష్టాలు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎస్ కె సిహెజిచ్ రాజేశ్వరి బి కుమార్ స్వామి చంద్రమౌళి టీ సుధాకర్ కె సతీష్ కుమార్ ఎం రాణి వై ప్రమీల జి వి వి వాణి ఎల్ అనిత సుప్రియ స్టూడెంట్ కౌన్సిలర్ పి రామ కృష్ణ పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ విజయం కోసం భక్తిశ్రద్ధలతో పూజలు

- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలవాలని 101 కొబ్బరికాయలతో పూజలు చేసిన అభిమాన దంపతులు



మన ప్రగతి న్యూస్ / ఏన్కూర్:

ఏన్కూరు మండలానికి చెందిన నవీన్ యాదవ్ అభిమాని నరేష్ జాదవ్ దంపతులు తమ ప్రియనాయకుడి ఘన విజయం కోసం గురువారం నాచారం గ్రామంలోని శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ విజయం సాధించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం దక్కాలని, ఆయన ప్రజల ఆశీర్వాదాలతో రాజకీయంగా మరింత బలపడాలని దంపతులు స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా నరేష్ జాదవ్ దంపతులు 101 కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నవీన్ యాదవ్ ప్రజల పట్ల చూపుతున్న అనురాగం, సేవా తత్వం, అభివృద్ధి పట్ల ఉన్న కృతనిశ్చయం తమను ఎంతో ప్రభావితం చేసిందని వారు తెలిపారు.తమ నాయకుడు ప్రజల విశ్వాసంతో, భారీ మెజార్టీతో విజయం సాధించి, సేవా మార్గంలో మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

## ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే జీఎస్సార్



మన ప్రగతి న్యూస్/ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రావొద్దని కఠినంగా వ్యవహరించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ,పోలీస్, అటవీ,మైనింగ్,గృహ నిర్మాణ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలని, అలా గే అక్రమ ఇసుక రవా ణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయా లని స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాభితా, ఇతర ప్రభుత్వ పను లు పూర్తి అయిన వివరాలు ఎంపిడిఓ కు ఇవ్వాలని,పూర్తి అయిన పనులకు ఇసుక రవాణాను అరికట్టాలని తెలి పారు.మన జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, ఇతర జిల్లాలకు లేదా ప్రాంతాలకు రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సరి హద్దుల్లో సిసి కెమెరా లు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

అక్రమ ఇసుక నిల్వలు ఉంచితే అవి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలి పారు.ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని తెలిపారు ఒక రోజుకు ఒక వాహనానికి మాత్రమే జారీ చేసిన కూపన్ ఆధారంగా ఒక ట్రిప్పు రవాణాకు అనుమతి ఉంటుందని,కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించా రు.అధిక లోడు వేసే వాహనాలపై సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించ డం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణదారులు ఇసుక కొరకు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే రవాణా చేయాలని సూచించారు.ఆది వారాలు మరియు ప్రభుత్వ సెలవు దినా ల్లో ఇసుక రవాణాకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావే శంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే,అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, డిపిఓ శ్రీలత, భూపా లపల్లి నియోజకవర్గ మండలాల తహసి ల్దార్లు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొ న్నారు.



## సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం

- ఇది అత్యవసర సమయంలో ఎంతగానో ఉపయోగ పడుతుంది




మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:
స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం గురువారం నాడు నిర్వహింపబడింది. చౌటుప్పల్ డి విజన్ సిపిఆర్ శిక్షణ టి ఓ టి డాక్టర్ కాటమరాజు హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల పరిషత్, తహసిల్దార్ , నగరపాలక ,ఆరోగ్య, పోలీస్ సంస్థల సిబ్బంది ,ఆశలు, అంగ న్వాడిలు పా ల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఆర్ ఆవశ్యకత– అవసరం గూర్చి వివరిం చడం జరిగింది. ఈ శిక్షణను ప్రతి ఒక్కరు నేర్చుకున్నట్ల యితే మన చుట్టుపక్కల ఎవరికైనా గుండెపోటు, కరెంట్ షాక్ –మరేదైనా అత్యవసర పరిస్థితిలో వ్యక్తి యొ క్క గుండె, ఊపిరితిత్తులు పనిచేయనప్పుడు ఈ సి పి ఆర్ చికిత్స ఎంతగానో ఉ పయోగపడి మనిషిని తిరిగి బ్రతికించే అవకాశాలు ఉంటాయని వివరించారు. ప్ర తి ఒక్కరు శిక్షణను నేర్చుకొని ఉండడం మంచిదని సూచించారు. ఈ కా ర్యక్రమం లో మండల వై ద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి, మండల వైద్యాధికారి ప్రభాకర్, తదిత రులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి..

- రైతులు మద్దతు ధర పొందాలి..
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



మన ప్రగతి న్యూస్ / సిరిసిల్ల జిల్లా స్టాపర్
రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్ లోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆద్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు....



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలను గురువారం జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని 22 వ వార్డు అంబేడ్కర్ కాలనీ లో జన హృదయ నేత పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, అన్నా అంటే నేనున్నానని పలికే పొనగంటి మల్లయ్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని మానవత దృక్పథంతో ఆదుకునే మనసున్న మారాజు మల్లయ్య నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం మల్లయ్య ను షాల్వతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యూత్ సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్,శశి కుమార్,రవిబాబు ,రాజు, సన్నీ,కిషోర్,ఉదయ్,రఫీ,శ్రీకాంత్,మధు,జగన్,షఫీ,విక్కి,గుల్లి ప్రభాకర్,దామోదర్,ముత్తు,అభిరామ్,ధనుష్,విజయ్,ఆదిత్య,కబీర్ పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సిపిఎం పిలుపు



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
భువనగిరి: –రీజనల్ రింగ్ రోడ్డులో (త్రిబుల్ ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, అలైన్మెంట్ ను మార్చాలని,భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని,ఈ నెల 17న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష – వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.గురువారం రోజున భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహఅంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా,భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు.ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు.మంత్రుల,ఎమ్మెల్యేల,పెట్టుబడిదారుల,రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు విమర్శించారు.100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని,రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు.ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ,తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్,ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు,డబ్బు,పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం,రెండు, మూడెకరాలున్న చిన్న,సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు.ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని,భూమికి భూమి ఇవ్వాలనీ,మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 17వ తెదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష – వంటావారపు కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం,గొర్ల రాములు,నోముల యాదగిరి,అన్నపర్తి నరసింహ,అన్నపర్తి వెంకటేష్,అన్నపర్తి సురేష్,సిరికొండ భూమయ్య,అన్న మపర్తి ప్రమోద్,నల్లవళ్ళు చంద్రమౌళి,సిరికొండ ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిల్లీనియం ప్లే స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ విజయవంతం



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
జమ్మికుంటలోని మిల్లీనియం ప్లే స్కూల్లో విద్యార్థి ఆధ్వర్యంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ,"మా విద్యార్థులు తమ ఆలోచనా శక్తిని, ప్రతిభను ప్రదర్శించడం చూసి ఎంతో గర్వంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం," అని తెలిపారు.విద్యార్థులు తమ సబ్జెక్టులకు సంబంధించిన ప్రాజెక్టులు, ప్రయోగాలు, డెమోలను ప్రదర్శించి తల్లిదండ్రుల ప్రశంసలు అందుకున్నారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు విచ్చేసి విద్యార్థులను అభినందించారు.అదనంగా, వివిధ విద్యాసంస్థల కరస్పాండెంట్లు రామణా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బెన్నీ పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొలిచెలిమే మల్లయ్యకి నివాళి అర్పించిన ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/గజ్వేల్ డివిజన్ ప్రతినిధి:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మా పూర్ తాజా మాజీ సర్పంచ్ కొలిచెలిమే స్వామి తండ్రి మల్లయ్య( 78 )గత వారం పరమపదించిన విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం కొలిచెలిమే స్వామి ని పరామర్శించి కీ "శే కొలిచెలిమి మల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వారితోపాటు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,నాయకులు విరాసత్ ఆలీ,నరేష్,కనకయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వాలీబాల్ ఆటగాడు రామ్ చరణ్ ఎంపిక

మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:



వైరా నియోజకవర్గం ఏన్కూర్ మండలంలోని మారుమూల గ్రామం ఒంటిగుడిసెకు చెందిన నిరుపేద కుటుంబం మందేరకల నాగరాజు కుమారుడు మందేరకల రామ్ చరణ్ వాలీబాల్ క్రీడలో అద్భుత ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీల నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రామ్ చరణ్ సాధించిన ఈ విజయంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామస్థులు, స్నేహితులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు.ఈ విజయంతో ఒంటిగుడిసె గ్రామం క్రీడా రంగంలో మరో గొప్ప గుర్తింపు సాధించినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## 18 తేదీన బీసీ బంద్ విజయవంతం చేయాలి..

- విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు స్థానం కల్పించాలి.
- 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.
- మండల బీసీ నాయకుల డిమాండ్.



మన ప్రగతి న్యూస్ / ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లోనీ బీసీల ఐక్యవేదిక సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాల నాయకులు గురువారం రోజున కార్యాచరణను రూపొందించారు.స్థానిక సంస్థల తోపాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే తెలంగాణ బందును విజయవంతం చేయాలని కోరారు.వస్త్ర వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు విద్యాసంస్థలను మూసివేసి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్.జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్. యూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి,జేఏసీ నాయకులు సత్తయ్య గౌడ్, గుండెల్లి. శ్రీనివాస్ బాలకృష్ణ గూడూరి భరత్,పిట్లా విట్టల్, గజ్జల రాజు, శ్రీనివాస్ శంకర్ పుల్లూరి రవి , తదితరులు పాల్గొన్నారు.

మన ప్రగతి
శుక్రవారం 17 అక్టోబర్ 2025

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం గురువారం ఏర్పాటు చేసారు. సిబ్బందికి రక్తపరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ శిబిరాన్ని తులసి లైఫ్ లైన్ హాస్పిటల్, పోలిస్ హాస్పిటల్ మరియు ఎస్‌బీఐ జీవితనిధి సహాయంతో నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న సిబ్బందికి వ్యక్తిగతంగా వైద్య సలహాలు మరియు అవసరమైతే తరువాతి చికిత్స సూచనలు కూడా ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్ ఐలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సునీల్ రెడ్డి, సైలు, సతీష్, విజయ్ సహా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవడం ముఖ్యమని, ఈ రకమైన కార్యక్రమాలు తరచూ నిర్వహించమని అభిప్రాయపడ్డారు. అత్యంత అవసరమైన ఆరోగ్య పరిశీలనల ద్వారా సిబ్బందికి రోగ నిర్ధారణ, ప్రాథమిక చికిత్స మరియు ఆరోగ్య అవగాహనలో గణనీయమైన సహాయం లభించింది.

## జుక్కల్ ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి- బాలు షిండే



మన ప్రగతి న్యూస్ /

జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండలం ఏఎంసీ కార్యాలయంలో గురువారం యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ బాలు షిండే ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ బాలు సండే మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాతగా ముందుకెళ్తున్న జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుపై ఏ విధంగా నైనా బుడదల్లాలనే ప్రయత్నంలో భాగమే ప్రముఖ వార్తా పత్రికలో వచ్చిన దుష్ప్రచారం అని ఆయన అన్నారు.అందుకు నిదర్శనం ప్రముఖ వార్తాపత్రికలో వచ్చిన వార్త అని అన్నారు.ఎమ్మెల్యే మీద బురద చల్లే ప్రయత్నం చేస్తే యువజన కాంగ్రెస్ నుంచి కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామని,జుక్కల్ కాన్స్టెన్సీ అంటే తెలంగాణ రాష్ట్రంలో ఒక మూలన ఉన్న నియోజకవర్గాన్ని ఈరోజు రాష్ట్రం మొత్తం గుర్తుపట్టేలా చేసిన ఘనత జుక్కల్ లక్ష్మీకాంతరావు ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుదే అని గత 40 సంవత్సరాల నుంచి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ఉన్న ఆలే కుటుంబం మల్లికార్జున్దని ఆయనకు జిల్లా అధ్యక్ష పదవికి అవకాశం కల్పించిన నాయకుడు ఎమ్మెల్యేనని యూత్ కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ సమావేశంలో లుటే మధుకర్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ వర్షావర్ బాలాజీ,అఖిల్ డోంగ్లి మండల యువ నాయకుడు,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషక పోషణతోనే ఆరోగ్య రక్షణ!



మన ప్రగతి న్యూస్/ శంకరపట్నం:

సంపూర్ణ పోషణతోనే ఆరోగ్యానికి రక్షణ అని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో గురువారం పోషక అభియాన్ లో పోషక మాసం మహోత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరస్వతి,డిప్యూటీ డిహెచ్ఎంవో డాక్టర్ చందు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ పిల్లలు,గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార తో సంపూర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం.మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలున్న సమతులాహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరిచేరవు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు మహిళలకు పోషణ్ మాసోత్సవంలో అవగాహన కల్పించారు. మోడల్ స్కూల్ కిషోర్ బాలికలకు హిమగ్లోబిన్ ఐరన్ పై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఈ వేడుకలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు 69 రకాల న్యూట్రిషన్ ఫుడ్ తో తయారు చేసిన వంటకాలను చేసి ప్రదర్శించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అధికారులు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు,పోషణ అభియాన్ డిస్టిక్ ప్రాజెక్టు అసిస్టెంట్ రోమీల బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎంఆర్ఓ సురేఖ,మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, సీడీపీవో శ్రీలత,మహిళా సాధికారిక కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ లు శైలజ,కవిత, సూపర్వైజర్లు అరుణ, పద్మ అంగన్వాడీ టీచర్లు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# 18న జరిగే బంద్ ఫర్ జస్టిస్ రాష్ట్ర బంద్‌కు టీజేఎస్ సంపూర్ణ మద్దతు

- అరికిల్ల స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా జన సమితి.
- అరికిల్ల భానుచందర్,తెలంగాణ జన సమితి యువజన విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ బిసి జెఎసి బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా జన సమితి అరికిల్ల స్రవంతి,జన సమితి పార్టీ యువజన విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అరికిల్ల భానుచందర్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. 18 న జరిగే బంద్ కు ప్రజాస్వామికవాదు లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలుకాలని వారు విజ్ఞప్తి చేశారు.

# హాస్పిటల్ భాగస్వామ్యంలో ఆర్థిక వివాదం

- హాస్పటల్ పై వేటు పడనుందా.? భాగస్వాముల మధ్య ఆర్థిక వివాదం తీవ్రతరం
- జమ్మికుంట లో సంజీవని హాస్పటల్ డాక్టర్ల మోసం
- ముగ్గురు డాక్టర్లు 30౦30౦30౦ వాటా..కిరణ్ కి 10% వాటా..
- ఇచ్చిన మాటను తప్పిన డాక్టర్లు..
- కిరణ్ వల్ల ఆసుపత్రి అభివృద్ధిలోకి వచ్చాక.. తన్ని తరిమేసిన వైనం..
- కుటుంబ సభ్యులతో ఆత్మహత్య చేసుకుంటానన్నా కిరణ్..
- 50 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినా.. కిరణ్ పడాల..



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సంజీవని మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద గురువారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.గత ఇరవై సంవత్సరాలుగా దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను విజయవంతంగా నడుపుతున్న పడాల కిరణ్, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులతో కలిసి హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు.కిరణ్ మాట్లాడుతూ .."డాక్టర్ సురేష్, ఉడుగుల సురేష్, కిషోర్ కుమార్ కాంసెట్టి అనే ముగ్గురు డాక్టర్లు నాతో కలిసి హాస్పిటల్ నడపాలని చెప్పి, 30 శాతం వాటా వారికి, 10 శాతం నాకు ఇస్తామని ఒప్పందం కుదిరింది. నమ్మకంతో హాస్పిటల్ ప్రారంభానికి అవసరమైన ఫర్నిచర్, పరికరాలు, ఇంటీరియర్ మొత్తం నా ఖర్చుతో ఏర్పాటు చేశాను. కానీ హాస్పిటల్ ప్రారంభమైన తర్వాత నన్ను పూర్తిగా పక్కన పెట్టేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు."గత మూడు సంవత్సరాలుగా నా వాటా గాని, నా ఫర్నిచర్ విలువ గాని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పెద్దమనుషుల మధ్య మాట్లాడినా వినలేదు అని,ఇప్పుడు నేను నా వాటా అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని,నా సొమ్ము, నా కష్టం ఇలా వృధా కావడం చూడలేకపోతున్నా" అని కిరణ్ కన్నీళ్లతో వివరించారు.హాస్పిటల్ స్థాపన సమయంలో సుమారు యాభై లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టానని కిరణ్ తెలిపారు. తగిన న్యాయం జరిగి, తన వాటా అందే వరకు పోరాటం ఆపబోనని స్పష్టం చేశారు.ప్రస్తుతం హాస్పిటల్ ముందు పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచారు. ధర్నా కారణంగా ఆసుపత్రి పరిసర ప్రాంతంలో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగాయి. స్థానికులు, రోగులు ఆసక్తిగా ఈ పరిణామాన్ని గమనిస్తున్నారు.హాస్పిటల్ యాజమాన్యంపై ఆర్థిక వివాదం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## 42% రిజర్వేషన్ల కోసం 18న జరుగు రాష్ట్ర బందును జయప్రదం చేయండి

- గజ్వేల్ పట్టణంలో సన్నాహక సమావేశం



మన ప్రగతి న్యూస్/గజ్వేల్ డివిజన్ ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రెస్ క్లబ్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు కోసమై గురువారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈనెల 18వ తారీఖున బీసీ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర బందును విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదలి రావాలని అదేవిధంగా మిగతా సమాజం కూడా బందుకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. నోటిమాట ద్వారా కాకుండా ఒక రాజకీయ ఓటు బ్యాంకుగా చూడకుండా కచ్చితంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా ఈ ఐక్యవేదిక భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటుందని తెలపడం జరుగుతుంది.కాబట్టి ఇప్పుడు కాకపోతే బీసీ బిడ్డలారా మనకు భవిష్యత్తు ఉండాలని అనుకుంటే ఇప్పుడే ముందడుగు వేయాల్సి ఉంటుంది. కాబట్టి బందులో మన యొక్క సత్తా ఏందో చూపెట్టి మన హక్కును సాధించే విధంగా ప్రయత్నం చేద్దాం.అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ కు అసెంబ్లీలో తమ సంపూర్ణ మద్దతును తెలియజేసినవి కాబట్టి పార్టీలకతీతంగా ఈ బందును విజయవంతం చేయగలరని జై బీసీ జై జై బీసీ.ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నరసింహారావు, మరికంటి కనకయ్య ముదిరాజ్ గుంటుకు శీను ముదిరాజ్ నాగపురి రమేష్ (కుమ్మరి), గడియారం స్వామి చారి సందబోయిన ఎల్లం, ముత్యాల విఠలాచారి,నాగపురి బాబు (కుమ్మరి),బండ్ల స్వామి (మున్నూరుకపు),కుమ్మరి పోచయ్య సుధాకర్ (రజక) కొమ్ము నరేష్ యాదవ్ దండే యాదగిరి (పద్మశాలి ),కుమ్మరి యాదగిరి రామ్గారి శ్రీధర్ (రజక ), చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్,కానుగుల రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

## 18న బందు పర్ జస్టిస్ ను విజయవంతంగా పాటించండి..

- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్..



మన ప్రగతి న్యూస్ /వీర్నపలి

బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల పరిసరాములు సూచన మేరకు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ వీర్నపల్లి మండల వ్యాప్తంగా 18న బందు పర్ జస్టిస్ ను విజయవంతంగా పాటించండి అన్నారు, మండల అధ్యక్షులు పారుమాల మల్లేశం యాదవ్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో జీవో నెంబర్ 9 ద్వారా చట్టం చేసింది అయితే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం బీసీలకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ పరిణామం బీసీలపై జరిగిన అన్యాయం స్పష్టమని బీసీ ఐక్యత బలాన్ని చూపించాల్సిన అవసరం ఎంతో ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంధు పర్ జస్టిస్ కార్యక్రమానికి వీర్నపల్లి మండల వ్యాప్తంగా శాంతియుతంగా విజయవంతం నిర్వహించాలి ఇది కేవలం బీసీలకే కాదు సామాజిక న్యాయం కోరే ప్రతి ఒక్కరి ఉద్యమం అని ఆయన పిలుపునిచ్చారు. పరమాల మల్లేశం యాదవ్ అన్ని బీసీ సంఘాలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు అలాగే అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఏకతాటి పైకి వచ్చి ప్రతి ఒక్క షాపులను అన్నిటిని బీసీ నాయకులు పని నరసింగం ఉపాధ్యక్షులు సీర్ల శ్రీనివాస్, కార్యదర్శి ఆకుల మహేందర్ గౌడ్, సలహాదారుడు దేశరాజ్, సత్తయ్య కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్, దేశరాజ్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక



# పార్కలగండిలో డివిజనల్ స్థాయి గిరిజన క్రీడ పోటీలు

**మన ప్రగతి న్యూస్/ దమ్మపేట :**
ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి మరియు డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలనుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పరిధిలో నిర్వహించనున్న ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న బాల బాలికల దమ్మపేట డివిజనల్ స్థాయి గిరిజన క్రీడా పోటీలు ఏ హెచ్ ఎస్ పార్కల గండి బాలుర పాఠశాలలో అక్టోబర్ నెలలో 17వ, తేదీన బాలురలకు, 18వ, తేదీన బాలికలకు క్రీడా పోటీలు జరగనున్నాయని పాఠశాల కన్వీనర్ పీజిహెచ్ఎంఎల్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ బద్రు పిడి, ఈ అశోక్ కుమార్ పి ఈ టి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు ఆర్టీసీ బస్సులు ఢీ..తప్పిన పెను ప్రమాదం




**మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:**
శంకరపట్నం మండలం కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి.హుజూరాబాద్ డిపోకు చెందిన ఆర్డీనరీ బస్సు బస్టాండ్‌లోకి వెళు తుండగా,ఎదురుగా వస్తున్న సిరిసిల్ల డిపో డీలక్స్ బస్సును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.రెండు బస్సుల ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

# బిగ్ బాస్ షో నిషేధించాలి - బిజెపి నేత కమ్మరి శ్రీ ను

**బిబుల్లితెరలో బిగ్ బాస్ షో నిలిపివేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**



**మన ప్రగతి న్యూస్/గజ్వేల్ డివిజన్ ప్రతినిధి:**
బుల్లితెర లో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షో నిలిపివేయాలని గజ్వేల్ నియోజకవర్గం బీజేపీ నేత కమ్మరి శ్రీను అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీవీలో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షో వెంటనే నిలిపి వేయాలని కోరుతూ హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, బిగ్ బాస్ షో ద్వారా సమాజం పెడదారి పడుతుందని, ముఖ్యంగా యువత బిగ్ బాస్ షోకు ఆకర్షితులై చదువుపై శ్రద్ధ లేకుండా వారి ఉజ్వల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా పాల్పడుతున్నారని, సమాజం తలవంచుకునే రీతిలో బిగ్ బాస్ షో నిర్వహించడం బాధాకరమని, కర్ణాటకలో బిగ్ బాస్ షో ఎలా అయితే బ్యాన్ చేశారు ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే బిగ్ బాస్ షోను నిషేధించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, లేనియెడల బిగ్ బాస్ హౌస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# చిన్నారులను ఆశీర్వదించిన రవికుమార్, రాణా ప్రతాప్ రెడ్డి



**మన ప్రగతి న్యూస్/ నర్సంపేట**
నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు ఆబోతు అరుణ- రాజు యాదవ్ దంపతుల పుత్రికలు చి%శ్రీ%శ్రీ% సింధుశ్రీ, నేహశ్రీ ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ మహొత్సవ కార్యక్రమానికి ఖానాపూరం లో హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు ఓబీసీ మచ్చ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి మరియు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:**
శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన జక్కుల దేవేందర్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తురన్న సమాచారంతో ఇసుక ట్రాక్టర్ ను గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దేవేందర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషనుకు తరలించారు.ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు.అనుమతుల్లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టిన రవాణా చేసిన చట్టమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

# మనసున్న మహారాజు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

**డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుకి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్**



**మన ప్రగతి న్యూస్/ ఆత్మకూరు :**
మనసున్న మహారాజు పరకాల బిజెపి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్ అన్నారు.ఆత్మకూరు కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చిధిరాల శ్రీనివాస్ రెడ్డి అక్క అనారోగ్యం తో బాధపడుతుండగా బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ని సంప్రదించగా పేషెంట్ ను చూసి వైద్యానికి 150000 రూపాయల ఖర్చు అయ్యే వైద్యాన్ని ఉచితంగా వైద్యాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మాకు వైద్య సాయం అందించిన మంచి మనసున్న వ్యక్తి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అని అతనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అంబటిపల్లి బీసీ గురుకుల విద్యార్థులు



**మన ప్రగతి న్యూస్/ అచ్చంపేట**
అచ్చంపేట పట్టణం బీసీ గురుకుల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు రాకేష్ గౌడ్ చరణ్ తేజ ప్రణీత్ నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి క్రీడలను ఉప్పునుంతలలో నిర్వహించారు ఈ క్రీడలలో మా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి చెస్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది ఈ విద్యార్థుల విజయానికి కృషి చేసినటువంటి మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చాట్ల రమేష్ నిరంతర కృషి మరియు అతను విద్యార్థులకు అన్ని క్రీడలలో శిక్షణ నిచ్చి ప్రోత్సహిస్తూ విద్యార్థులను మండల జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యేవిధంగా కృషి చేస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ ఏ రజిత ఒక ప్రకటనలో వివరించడం జరిగింది అదేవిధంగా మా పాఠశాలలో విద్యతోపాటు యోగా మరియు నైతిక విలువలతో పాటు క్రీడారంగంలో కూడా ప్రోత్సహిస్తున్నామని వైస్ ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపాడు రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపిక కావడం మాకందరికీ చాలా గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులందరూ హర్షాత్రేఖాలు వ్యక్తం చేశారు

# అమ్మకు వందనం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం



**మన ప్రగతి న్యూస్/గజ్వేల్ టౌన్**
గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీలో స్నేహ లైన్స్ క్లబ్ మరియు స్నేహ మహతి క్లబ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం కొరకు 'అమ్మకు వందనం' అనే కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు గజ్వేల్ పట్టణం నుండి ఇరవై ఒక గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ స్నేహ మరియ మహతి క్లబ్ మహిళల చేతుల మీదుగా ఈ శుభ కార్యక్రమం చేపట్టినారు.లైన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షుడు లైన్ ఉప్పల మెట్టయ్య మాట్లాడుతూ అమ్మ అంటే దేవతతో సమానం అని, కనిపించే దేవత అమ్మ అని,స్త్రీ లకు సమాజములో ఎంతో గౌరవము ఉంటుంది అని తెలియజేసినారు, లైన్స్ క్లబ్ మహతి అధ్యక్షురాలు లైన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ అమ్మతనం ఎంతో గొప్పదని సృష్టిలో అమ్మని మించి ఏది లేదని ,స్త్రీ లను గౌరవించిన వారే చరిత్రలో గొప్ప వ్యక్తులు అయ్యారని చెప్పారు.లైన్స్ క్లబ్ అడిషనల్ సెక్రటరీ లైన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ఆచార సాంప్రదాయాల ప్రకారం అమ్మకు ఒక ప్రత్యేక గౌరవం ఉందని , అమ్మ కుటుంబ విలువలు మానవ సంబదాల గురించి తెలియ చేస్తుందని ,స్త్రీ ఒక శక్తి అని సమాజ అభివృద్ధికి స్త్రీ ల పాత్ర అమోఘం అని ప్రతి అమ్మకు పాదభి వందనం అని తెలిపినారు.ఈ కార్యక్రమానికి హాజరు అయిన ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి ముప్పై ఐదు రకాల మిటామిన్స్ గల పోషక ఆహార పదార్థాల ప్యాకేజీని , అందచేసినారు అంతే కాకుండా ప్రతి గర్భిణీ స్త్రీ కి కొత్త బట్టలు వివిధ రకాల పండ్లు పూలు పసుపు కుంకుమ గాజులు అందచేసినారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా క్లబ్ సభ్యులు గజ్వేల్ మాజీ తాజా మున్సిపల్ చైర్మెన్ యన్ సి రాజమౌళి ,సంజయ్ గుప్తా రాయకంటి చంద్రశేఖర్ దొంతుల సత్యనారాయణ డాక్టర్ లింగము నంద పాల శర్మ ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు రెండువందల మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తమకు ఎంతో సంతోషం కలిగించినది అని తమకు ఆరోగ్య పరంగా మానసికంగా దైర్యని ఇచ్చారని' అమ్మకు వందనం ' అనే గొప్ప కార్యక్రమం చేసినందుకు మీ అందరికీ వందనాలు అని తెలిపినారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

- సిపిఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు.
- సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న.



**మన ప్రగతి న్యూస్/నరసింహుల పేట**
సబ్ డివిజన్ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ జక్కుల యాక సాయిలు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ చిర్ర యాకన్న మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపి ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని ప్రకటిస్తున్నామని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు, అన్ని పాల్గొని బందును విజయవంతం చేయాలని మా పార్టీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్ ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని మా పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఈ కార్యక్రమంలో , , ఉడుగుల పెద్ద లింగన్న, , లింగన్న ,నక్క యాకన్న, గద్దల లింగన్న, సంపత్, వల్లపు సాయిలు, జక్కుల యాక సాయిలు, దొనకల్ ఎల్లయ్య, ఎస కే సాజన్, దొనికె ఉపేంద్ర, యాసారపు యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్

**దర్శకుడు బుచ్చిబాబు సానా**



రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# కాంతారా చాప్టర్1 కు దీపావళి వెలుగులు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది 'కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

# రశ్మిక మైసా సంగీత దర్శకుడుగా జేక్స్ బిజోయ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది.